జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం | 24 | మార్చి | 2026 ◆ పేజీలు : 5


## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు.సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన

మిగతా 2 లో...





# అక్రమ మట్టి రవాణా

- రోజురోజుకూ తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.
- మహమ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సుబ్లేడ్ క్రాస్ రోడ్
- మాదిరిపురం గుట్టల ప్రాంతం అక్రమ మట్టి తవ్వకాలు
- అధికారుల నిర్లక్ష్యానికే నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.

**తిరుమలాయపాలెం మండలం 23 మార్చి( ప్రజాజ్యోతి)** తిరుమలాయపాలెం మండలంలో అక్రమ మట్టి రవాణా వ్యవహారం రోజురోజుకూ తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మండలంలోని మహమ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సుబ్లేడ్ క్రాస్ రోడ్ – మాదిరిపురం గుట్టల ప్రాంతం ప్రస్తుతం అక్రమ మట్టి తవ్వకాల కేంద్రంగా మారినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.గత కొన్ని రోజులుగా ఎటువంటి అనుమతులు లేకుండానే మరిపెడ గ్రామానికి చెందిన కొంతమంది ట్రాక్టర్ యజమానులు పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. రాత్రింబవళ్లు ట్రాక్టర్లతో మట్టిని తీసుకెళ్తూ, ప్రభుత్వానికి భారీగా నష్టం కలిగిస్తున్నారని వారు వాపోతున్నారు. ఈ మట్టి తవ్వకాల వల్ల గుట్టల ఆకృతి పూర్తిగా మారిపోతుండటమే కాకుండా, భవిష్యత్తులో పర్యావరణానికి కూడా తీవ్ర హాని కలిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై స్పందించాల్సిన తిరుమలాయపాలెం మండల అధికారులు "ఇలాంటి తవ్వకాలకి

మిగతా 2 లో...



## పార్టీలో అవమానాలు భరించలేకపోతున్నా...

- 30వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్త చట్టు మంగ ఆవేదన
- మీడియా సాక్షిగా తన గోడు వెళ్లబోసుకున్న బాధితురాలు

**ఖమ్మం, ప్రజాజ్యోతి** పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న తనను ఒక మహిళనని చూడకుండా కించపరుస్తున్నారని, రాజకీయాలెందుకంటూ అవమానకరంగా మాట్లాడుతున్నారని 30వ డివిజన్ మహిళా కాంగ్రెస్ కార్యకర్త చట్టు మంగ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తనపై జరుగుతున్న వేధింపులను వివరించారు.ఈ నెల 21వ తేదీన డివిజన్ పరిధిలో బూత్ లెవల్ కమిటీ సమావేశం జరిగింది. ఆ సమయంలో పార్టీకి చెందిన బొమ్మ ఉదయ్ అనే వ్యక్తి తనను ఉద్దేశించి "నీకు రాజకీయాలతో పనేంటి? ఇంట్లో ఉండి పిల్లల్ని చూసుకోవాలి కదా" అంటూ అసభ్యంగా మాట్లాడారని ఆమె ఆరోపించారు. గతంలోనూ నాలుగైదు సార్లు ఇలాగే కించపరిచారని, ఈ విషయాన్ని పెద్దల దృష్టికి

మిగతా 2 లో...

## అకాల వర్షం రైతులకు నష్టం



- రైతు గుండె పగిలేలా వడగళ్ళ వాన



**వేంసూరు మార్చి 23 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం లో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి రైతుల విలవల్లాడిపోయారు హాయిగా బ్రతుకుతున్న రైతన్న గుండెల్లో పిడుగు పడేలా వడగళ్ల వానలు కురిసాయి మండలంలోని శివారు గ్రామాల్లో అకాల వర్షం వల్ల రైతులు చాలా నష్టాలు పాలు అయ్యారు పడిన వానకు రైతున్నగుండెలు పగిలాయి వానవారికి కష్టాలు మిగిల్చి వెళ్లిపోయింది చేతికి వచ్చిన పంట దెబ్బతింది చాలా పంటలు నష్టపోయాయి ముఖ్యంగా మొక్కజొన్న రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు వర్షంతో పాటు గాలులు రావడంతోనే మొక్కజొన్న చాలా ప్రాంతాల్లో నేలపాలైపోయింది కొన్ని ప్రాంతాల్లో మామిడి రైతులుకు కూడా ఈ వానవలన దిగాలు పడిపోయారు మామిడికాయలు పూర్తిగా రాలిపోయాయి కొన్నిచోట్ల చెట్లు విరిగిపడిపోయాయి చాలా చోట్ల స్తంభాలు విరిగాయి విద్యుత్ వారు వాటి మరమ్మతులు చేపడుతున్నారు కొన్ని ప్రాంతాల్లో వరి పైరు పూర్తిగా దెబ్బతింది అనుకోకుండా వర్షం రావడంతో ఎక్కడికక్కడే రైతన్నలు సిద్ధపడలేకపోయారు. ఉదయం నుంచి వేసిన ఎండల వల్ల రైతన్నలు వర్షం పడదు అనుకున్నారు కానీ సాయంత్రం సమయంలో అకస్మాత్తుగా కురిసిన వాన వల్ల వారి జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఆశపడితే ఆ వెలుగులు మెరుపులు వడగలు వాన రూపంలో వచ్చి వారి జీవితంలో నష్టాలు మిగిల్చి వెళ్లిపోయాయి ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారి గోడు విన్నవించుకొన్నారు



## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)


నడ్డి చందు తనకు లంగ్ క్యాన్సర్ వచ్చిందని, వైద్య చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన డి. చిన్న వెంకయ్య సర్వే నెంబర్ 175/ఘ లో వారసత్వ భూమి 17 ఎకరాల 30 గుంటల భూమి ఉందని, అందులో 7 ఎకరాల 3 గుంటల భూమి కొందరు ఆక్రమించుకున్నారని, దీనిని విచారించి, వారసత్వ హక్కులను పరిశీలించి తమ భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తగుచర్యలు తీసుకోవాలని కామేపల్లి తహసీల్దార్ ను ఆదేశించారు.తిరుమలాయపాలెం మండలం గోపయిగూడెం గ్రామానికి చెందిన షేక్ పెంటు సాహెబ్ తనకు వికలాంగుల ఫించన్ మంజూరు.చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరానికి చెందిన సామాజిక కార్యకర్త కే.వెంకన్న కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్డులో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా,జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో అవమానాలు భరించలేక పోతున్నా...

(మొదటి పేజీ తరువాయి...)

తీసుకెళ్లినా సదరు వ్యక్తి తీరులో మార్పు రాలేదని పేర్కొన్నారు.నేను నిన్నగాక మొన్న రాజకీయాల్లోకి రాలేదు. 1997 నుంచి గాంధీనగర్ ప్రాంతంలో పార్టీ బలోపేతం కోసం ఒక కార్యకర్తగా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాను. తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డికి నా పనితీరు తెలుసు. ఎప్పుడూ పదవుల కోసం ఆరాటపడలేదు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంటే,క్షేత్రస్థాయిలో ఇలాంటి అణచివేత చర్యలు బాధాకరం" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కార్యకర్తలకు గౌరవం దక్కాలని, తనను దూషించిన వ్యక్తిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఖమ్మం జిల్లాలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్ - 2.0' ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** క్షయ (టీబీ) రహిత సమాజాన్ని నిర్మించాలనే ఆశయంతో భారత ప్రభుత్వం చేపట్టిన "టీబీ ముక్త్ భారత్ అభియాన్ – 2.0" కార్యక్రమం ఖమ్మం జిల్లాలో అధికారికంగా ప్రారంభం కానుంది.ఈ నెల 24.03.2026(ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం) తేదీన ఉదయం 10 గంటలకు, యూపీహెచ్‌సీ,బాలాజీ నగర్,ఖానాపురం ఖమ్మం నందు ఈ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించనున్నారు.కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు వ్యవధి: ఈ ప్రత్యేక టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా 100 రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుంది.లక్షిత వర్గం: 14 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ టీబీ నిర్ధారణ పరీక్షలు,నిర్వహించనున్నారు.ప్రాధాన్యత గ్రామాలు: జిల్లాలో టీబీ వ్యాప్తికి అవకాశం ఉన్నట్లు గుర్తించిన 94 ప్రాధాన్యత గ్రామాలలో ప్రత్యేకంగా స్క్రీనింగ్ నిర్వహించబడుతుంది. వైద్య సేవలు: గ్రామాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో ఎక్స్–రే,నాట్ టెస్టింగ్, బ్లడ్ షుగర్, హిమోగ్లోబిన్,బీపీ,బిఎంఐ కొలతలను ఉచితంగా పరీక్షించనున్నారు.ప్రత్యేక దృష్టి: కాంగ్రిగేట్ సెట్టింగ్స్‌లో ఉండేవారికి మరియు 'టీబీ ముక్త్ భారత్' మొదటి దశలో మిగిలిపోయిన వారికి ప్రాధాన్యత క్రమంలో పరీక్షలు నిర్వహిస్తారు.ఉచిత వైద్యం పరీక్షల్లో టీబీ ఉన్నట్లు నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం తరపున ఉచితంగా మందులు పంపిణీ చేయబడతాయి.జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని,పరీక్షలు చేయించుకోవాలని జిల్లా క్షయ నివారణాధికారి కోరారు.టీబీ రహిత జిల్లాగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అక్రమ మట్టి రవాణా

(మొదటి పేజీ తరువాయి...)

ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు" అని స్పష్టం చేస్తున్నారు. అయితే అనుమతులు లేకపోయినా, ఈ స్థాయిలో అక్రమ రవాణా ఎలా జరుగుతోంది అనే ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికే నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా మైనింగ్ శాఖ అధికారుల వైఖరి తీవ్ర విమర్శలకు గురవుతోంది. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, కనీసం ఫోన్ కాల్స్‌కు కూడా స్పందించకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. అధికారులు నిద్రమత్తులో ఉన్నారా? లేక ఉద్దేశపూర్వకంగానే చర్యలు తీసుకోవడం లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక ప్రజలు చెబుతున్న ప్రకారం, ఈ అక్రమ మట్టి రవాణా వెనుక ప్రభావశీలుల హస్తం ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందువల్లే అధికారులు చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు రంగంలోకి దిగి, అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా తరలించిన మట్టిపై విచారణ జరిపి ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని వసూలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే ఈ అక్రమ కార్యకలాపాలు మరింత విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.మొత్తంగా చూస్తే, తిరుమలాయపాలెం మండలంలో జరుగుతున్న ఈ అక్రమ మట్టి రవాణా వ్యవహారం అధికారుల పనితీరుపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజల భూములు, ప్రకృతి సంపద రక్షణ కోసం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు




**మధిర ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యాన్యువల్ డే మరియు ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని, తమ ప్రతిభను అన్ని రంగాల్లో ప్రదర్శిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అలాగే కళాశాల అభివృద్ధికి విద్యార్థులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ వేడుకలో వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ మరియు అధ్యాపక బృందం సభ్యులు డా. పి. సుజాత, డా. ఎస్. ఇందిర, డా. వి. నాగరాజు, డా. కె. రామకృష్ణ, పి. శ్రీనివాస్, పి. లక్ష్మీనారాయణ, షేక్ ఇమ్రాన్, కె. వెంకటేష్, పి. మాధురి, ఎం. హారిక, ఎస్. జ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభ ప్రదర్శనలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## నవ శకం ఆధ్వర్యంలో వర్షిత్ కి సన్మానం



**ఎర్రుపాలెంప్రజాజ్యోతి** మండలం మీనవోలు గ్రామానికి చెందిన పేరబత్తుల కాటయ్య, బిందు గార్ల కుమారుడు, వర్షిత్, ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ పరీక్ష ఫలితాలలో పాలేరు నవోదయాలో సీటు సాధించిన సందర్భంగా, నవసకం మరియు గ్రామ సర్పంచ్ కోట కన్నమ్మ ఆధ్వర్యంలో, సన్మానించడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట కన్నమ్మ నవశకం ఫౌండర్ మేకల రమేష్, ఎర్రుపాలెం మండలం అధ్యక్షులు మారబత్తుల మోహనరావు , సగుర్తి శ్యామ్ , నవ శకం మండల ఉపాధ్యక్షులు మోహన్ భాస్కర స్కూల్ యాజమాన్యం, మరియు గ్రామ పెద్దలు కోటా రమేష్ మారబత్తుల జమలయ్య ,ఆక్కులు, పిలీప్ , మరియు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న ,కాంగ్రెస్ నాయకులు



**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి,** మండల పరిధిలోని రాజుల దేవరపాడు గ్రామంలో గుర్రాల కోటి రెడ్డి కుమార్తె స్పందన రెడ్డి పుష్ప అలంకరణ వేడుకలో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదిస్తున్న ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులుఈ, ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎర్రుపాలెం మండలం నాయకులు, మరియు ఎరుపాలెం మండలం క్రమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి ,కర్నాటి రామకోటరెడ్డి, మరియు మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ తదితరులు పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.

## వేమిరెడ్డి సుధాకర్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ని వారి స్వగృహంనందు మర్యాదపూర్వకంగా కలిసిన పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి గ్రామ సర్పంచ్ ముక్కర రామకృష్ణారెడ్డి వార్డు మెంబర్లు– శీలం చిన్న రామిరెడ్డి కూరపాటి వరుణ్ కుమార్ పార్సెపు ప్రసాద్ గట్టి గుండె వెంకటేశ్వర్లు గట్టి గుండె కళ్యాణ్ కూరపాటి సురేష్ కుమార్ కూరపాటి రామారావు ,కూరపాటి సాయి , ప్రత్తిపాటి ప్రపుల్ల కుమార్ సుధాకర్ రెడ్డి ని శాలువాతో సన్మానించి అభినందించారు

# ప్రెస్ క్లబ్బా..? ప్రయివేటు క్లబ్బా..?

- అక్రమ వసూళ్లు లెక్కలపై అనుమానాలు
- తాళాలు కొద్దిమందికే.. ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరణ
- కలెక్టర్ తక్షణ విచారణ చేయాలి
- టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) డిమాండ్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న వ్యవహారాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి.జర్నలిస్టుల ఉమ్మడి వేదికగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్‌ను కొందరు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకుని 'ప్రైవేట్ క్లబ్'లా నడుపుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్-2843) జిల్లా కమిటీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు టి.సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణలు లోకల్ బాడీస్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సభ్యత్వాల పేరుతో రూ.1000 నుంచి రూ.3000 వరకు ఎటువంటి నిబంధనలు, రశీదులు లేకుండా అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని నేతలు ఆరోపించారు.ఈ నిధులపై ఎటువంటి లెక్కలు,ఖాతాలు వెల్లడించకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు.ఇప్పటి వరకు క్లబ్ నిధులపై ఆడిట్ నిర్వహించలేదని, లెక్కలు అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. ప్రెస్ క్లబ్ తాళాలు కూడా కొద్దిమంది వ్యక్తుల వద్దే ఉండటం, ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరించడం, వాట్సాప్ గ్రూపుల్లో ఇతర యూనియన్ ప్రతినిధులకు అడ్మిన్ హక్కులు ఇవ్వకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని టిడబ్ల్యూజెఎఫ్ నేతలు తెలిపారు.ఇటీవలి కాలంలో జర్నలిస్టులను అడ్డుకోవడం, బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రెస్ స్వేచ్ఛపై నేరుగా దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకుని ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమ వసూళ్లపై ఆడిట్ నిర్వహించి లెక్కలు బహిర్గతం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ సమాన హక్కులు కల్పించాలని టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, నగర అధ్యక్షులు గెంటేల కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్,నాగకృష్ణ,శ్రీధర్,వెలిగొండ వెంకట్,రవి, మొగిలి నాగేశ్వరరావు,ఎం.ఎస్.చిన్ని,మామిడాల వీరబాబు, తానంగి భిక్షం, పాగయోనా, తిరుపతి కొండలరావు,పి.శ్రీను, సవల భాగ్యరాజు,నీరుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మార్కపుడి వెంకటికి నివాళులర్పించిన నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ కమిటీ

- ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు.



**చింతకాని మర్చి 23ప్రజా జ్యోతి** మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామానికి చెందిన మార్కపుడి వెంకటి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి దిశ దిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటి కుటుంబ సభ్యులుకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో.. చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి &జోనల్ ఇంచార్జ్ శ్రీ కూరపాటి కిషోర్ , చింతకాని గ్రామ సర్పంచ్ శ్రీ కిలారు మనోహర్ బాబు, చింతకాని మండల పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి , నాగిలిగొండ మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, వార్డు నెంబర్లు పామర్తి రామకృష్ణ, చాట్ల నాగరాజు, కిసాన్ సెల్ అధ్యక్షుడు మద్దిని లక్ష్మయ్య గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంది వీరభద్రం,పి.మురళి ,మార్కపూడి వెంకటి, ఇమ్మడి శ్రీను, చాట్ల వెంకటి, ఎర్ర వెంకయ్య, పంది నాగరాజు, షేక్ బాషా, చాట్ల కృష్ణ, మార్కపూడి కుటుంబరావు, ఆదూరి. సైదులు. పాల్గొన్నారు.

## 10 విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేసిన కౌన్సిలర్ తోట సుజలారాణి




**సత్తుపల్లి మార్చి23(ప్రజా జ్యోతి)**10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న పది విద్యార్థులకు ఎండ తీవ్రత దృష్ట్యా,ఉపశమనం కలిగించేందుకు యువసేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి ముఖ్య అతిథిగా విచ్చేసి,ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ యు.ఎస్.ఏ ప్రతినిధి సతీమణి పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమని, విద్యార్థులకు ఎండ తీవ్రత దృష్ట్యా,మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఉత్తమమైనదని అన్నారు. ఈ విధంగా చల్లని మజ్జిగ అందించడం ద్వారా విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా,ఆరోగ్యంగా ప్రశాంతంగా,పరీక్ష రాస్తారని ఇలాంటి సేవా కార్యక్రమాన్ని ముందుకు తీసుకురావడంలో యువసేవ సమితిని అభినందించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ ఉప్పు నాగమణి, యువసేన సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు,సమితి నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ పాషా, సభ్యులు తేజ తదితరులు ఉన్నారు.

## ఆరుగురు తొలిగింపు అక్రమమే..!

- జనరల్ బాడీ సమావేశం పెట్టకుండానే ఎలా తీస్తారు.
- ప్రత్యేక సమావేశం కు గైర్వజరైనా పాలకవర్గం జిల్లా మత్స్య శాఖ అధికారి సమక్షంలో సమావేశం



**నేలకొండపల్లి, మార్చి 23 ప్రజాజ్యోతి:**మండలం లోని బైరవునిపల్లి మత్స్యపారిశ్రామిక సహకార సంఘం లో ఆరుగురు సభ్యుల తొలిగింపు అక్రమమేనని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమవారం పంచాయతీ కార్యాలయంలో జిల్లా మత్స్యశాఖాధికారి శివప్రసాద్ సమక్షంలో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. సోసైటీలో నెలకొన్న పంచాయతీ పై క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు జనరల్ బాడీ సమావేశంను నిర్వహించారు. ఈ నెల 18 న నిర్వహించాల్సిన సమావేశం గడువు కావాలని సభ్యులు కోరటంతో సోమవారం నిర్వహించారు. సోసైటీలో మొత్తం 28 మంది ఉండగా...సమావేశంకు సోసైటీ పాలకవర్గం మొత్తం గైర్వజరైయ్యారు. 21 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. కాగా ఈ సమావేశంలో గతం లో ఆరుగురు సభ్యులను జనరల్ బాడీ సమావేశం నిర్వహించకుండానే ఏకపక్షంగా తొలిగించారని... తమకు సమాచారం లేకుండానే... ఆరుగురు ను తొలిగించారని సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు. ఆ ఆరుగురు సభ్యులను తీసుకోవటం తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తీర్మానించారు. అదే విధంగా గతంలో సభ్యులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని తీర్మానించారు. పాలకవర్గం జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించలేదని వారి పై చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖాధికారి జీ.శివప్రసాద్, సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, మత్స్యశాఖ అసిస్టెంట్ భానుప్రసాద్, పంచాయతీ కార్యదర్శి జీ.రవి, మత్స్యసోసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బాబురావు, కట్ల భద్రమ్మ చిత్రపటాల వద్ద నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే





**కారేపల్లి, మార్చి 23, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని పాతకమలపురం గ్రామ సర్పంచ్ తేజవత్ బాబురావు ఇటీవల గుండెపోటుతో మరణించారు. వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సోమవారం సర్పంచ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించారు. ఆదేగ్రామానికి చెందిన కట్ల ఫకీరయ్య భార్య కట్ల భద్రమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఈ సందర్భంగా మనోధైర్యం కల్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దారావత్ పాండ్య నాయక్, మాజీ మండల రైతుబంధు కన్వీనర్ గుగులోత్ శ్రీను, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, స్థానిక నాయకులు కొత్త తిరుపతయ్య, కాటి న్నీ రామారావు, తోటకూరి తిరుపతయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు, కొర్ర నాగేశ్వరరావు, తేజవత్ కిషన్, పాత కమల పురం యూత్ అధ్యక్షుడు భూక్య నందు, భూక్య రవి, శ్రావణ్, జంలా, రాజేష్, కోటి, వెంకట్ , గిరిజన నాయకుడు భూక్య రాంకిషోర్ నాయక్ పాల్గొన్నారు.

**అనంతరం మాజీ జడ్పీటిసి సతీ మణిని పరామర్శ...** మండల పరిధిలోని భాగ్య నగర్ తండాకు చెందిన సింగరేణి మండల మాజీ జడ్పీటీసీ వాంకుడొత్ జగన్ నాయక్ సతీమణి కి ఇటీవల మోకాళ్ళ సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారి ఇంటికి మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వెళ్లి ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వాంకుడొత్ నరేష్, భూక్య రాంకిషోర్, బాణోత్ రాజేష్, బాణోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట నమూనాలను సేకరించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**సత్తుపల్లి మార్చి23(ప్రజా జ్యోతి)** మండలం పరిధి లోని గౌరి గూడెం,సిద్ధారం,రేజర్ల గ్రామ రైతులు సాగుచేసిన శ్రీ రామ అగ్రి జెనెటిక్స్ కంపెనీకి చెందిన పిఎన్ఆర్- 15048 అను వరి రకం తాలు కంకులు,అధిక మొత్తంలో వచ్చాయని రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయా గ్రామాల రైతులకు సంబంధించిన వరి పంటను వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించి,నమూనాలను సేకరించి త్వరితగతిన నివేదికను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. సుచరితాదేవి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృషి విజ్ఞాన కేంద్రం ,డాక్టర్ టి. పావని కీటక శాస్త్రం కె వి కె పి ఎస్ ఎం ఫణి శ్రీ విస్తరణ శాస్త్రవేత్త కేవీకే వైరా, టి.వేణుమాధవ్ విత్తన దృవీకరణ అధికారి వరంగల్, మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి కే. ఆశాజ్యోతి మరియు రైతులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందచేసిన బీ ఆర్ ఎస్ టీ తెలంగాణ ఉద్యమకారులు



**ఖమ్మం మార్చి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి ):**బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ నందు జరుగుతున్న గ్రీవెన్స్ డే లో జిల్లా అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫోరం కన్వీనర్ బొమ్మెర రామ్మూర్తి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం అమరవీరుల కుటుంబాలకు పెన్షన్ తదితర హామీలను మేనిఫెస్టోలో ప్రకటించి 26 నెలలు అవుతున్న ఇంకా ఉద్యమకారులపై తాస్తారం చేస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ,హైకోర్టు తీర్పు మేరకు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేకూర్చాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ గారి ద్వారా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల గోడును తెలియచేయగలరని అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్,మందడపు శంకర్రావు,సయ్యద్ బురాన్,ఆసిఫ్ పాషా,పునుకుల కోటేష్,నాగుల్ మీరా,మిట్టపల్లి రవి,దరిపల్లి వీరబాబు,జడల కళ్యాణ్,సోమందుల నాగరాజు,ఎలమందల కృష్ణ బాబు,గాజుల రవి,అశోక్ సింగ్,కొరివి ధనలక్ష్మి,గద్దల మరియా, గ్లోరీ,నారపోగు వెంకటేష్,భాగ్యలక్ష్మి,పద్మావతి,తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న ఏరియా జి.ఎం చింతల శ్రీనివాస్

- జి.ఎం దంపతులను సన్మానించిన వార్డ్ కౌన్సిలర్ ఉప్పు నాగమణి



**సత్తుపల్లి మార్చి23(ప్రజా జ్యోతి)**స్థానిక సత్తుపల్లి పట్టణం జవహర్ నగర్ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్,చింతల శ్రీనివాస్ లక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ లక్ష్మి దంపతులను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు మరియు వార్డ్ కౌన్సిలర్ ఉప్పు నాగమణి హనుమంతరావు, దూదిపాల రాంబాబు. ఈ కార్యక్రమంలో దివల పెద్దిరాజు,దివేళ,శ్రీను, రమేష్ ,గంధం బాబీ, రామక్రిష్ణ , వెంకటేశ్వరరావు, వాసు , జి.కాశీ విశ్వనాథ్ ,భీమిరెడ్డి కృష్ణారెడ్డి ,మరియు మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతి సత్యనారాయణ గౌడ్ ని కలిసి కాంగ్రెస్ కమిటీ సభ్యులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఇటీవల ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాలతో సత్కరించి,ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాల్,ప్రధాన కార్యదర్శులు వల్లూరి పట్టాభి,కిలారి అనిల్ కుమార్,కార్యదర్శులు చితమల్ల రవికుమార్, దేవత్ శంకర్ నాయక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుపాటి నర్స య్య,యాసబోయిన శ్రీశైలం మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



# రామదాసు మందిరంలో శ్రీరామనవమి వేడుకలు





- ప్రారంభం అంగరంగ వైభవంగా కళ్యాణం వేడుకలు పనుల

**నేలకొండపల్లి, మార్చి 23 ప్రజా జ్యోతి:**
భద్రాచలం దేవస్థానం నిర్మాత, పరమ భక్త గ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు జన్మస్థలం) లో సోమవారం శ్రీరామనవమి వేడుకలు ప్రారంభించారు. భద్రాచలం దేవస్థానం తరహాలోనే కల్యాణం పనులు చేపట్టారు. స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో వసంతరాత్రుల సందర్భంగా శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా చేపట్టారు. స్థానిక మహిళలు తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు ను దంచి... ముత్యాల తలంబ్రాలను కలిపారు. కళ్యాణం కు అవసరమైన సాంప్రదాయ పనులను మహిళలు అంత్యంత భక్తి శ్రద్ధలతో పూర్తి చేశారు. సామాజిక కార్యకర్త, తెలుగు బుక్ రికార్డు గ్రహీత గండికోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రామదాసు కీర్తనల భజన 'కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, భక్తులు పెండ్యాల శ్రీమతి, జక్కేపల్లి ఉషా, లక్ష్మి, రాయపూడి ఉషా, మల్లికాంబా, పూజారి సామిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగానికి నివాళి అర్పించిన సీతంపేట గ్రామస్తులు



**చింతకాని మర్చి 23ప్రజా జ్యోతి** నేడు షహీద్ దివస్. భారత మాత దాస్య శృంఖలాలను తెంచడానికి, నిరంకుశ బ్రిటిష్ పాలనపై సింహ గర్జన చేసి, ఉరికొయ్యలను సైతం పూలదండలుగా భావించిన మహనీయులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు ల బలిదాన దినం,23 ఏళ్ల ప్రాయంలోనే మరణాన్ని ఆలింగనం చేసుకున్న ఆ వీరుల త్యాగం వెలకట్టలేనిది. వారు మనకు కేవలం స్వాతంత్ర్యాన్ని మాత్రమే ఇవ్వలేదు, అన్యాయాన్ని ఎదిరించే ధైర్యాన్ని, దేశం కోసం జీవించాలనే ఆశయాన్ని అందించారు.వ్యక్తులను చంపవచ్చు కానీ, వారి ఆశయాలను చంపలేరు. సామ్రాజ్యాలు కూలిపోవచ్చు కానీ, ఆలోచనలు అమరంగా నిలిచిపోతాయి.భగత్ సింగ్ మరణం అంటే భయం లేని వీరులు.. దేశం కోసం ప్రాణాలిచ్చిన అమరులు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ లకు ఘన నివాళులు,షహీద్ దివస్ సందర్భంగా విప్లవ వీరులకు జోహార్లు అర్పించిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలూరి ప్రభాకర్, మక్క సాగు రైతుల మండల కమిటీ కార్యదర్శి నాగయ్య నారపోగు, వైస్ సర్పంచ్ రమేష్ జాల,వార్డ్ నెంబర్ చంద్రకాని బాబు,రైతు కమిటీ గ్రామ అధ్యక్షులు కాటమనేని మహేష్,కాంగ్రెస్ నాయకులు బూర వెంకట్రావు, పెద్దలు ఆవుల బాబు, బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొమ్ము గోపయ్య, మంచాల వీరబాబు, నర్సింగుల పెద్ద బిక్షమయ్య, మాజీ వార్డ్ నెంబర్ నారపోగు వెంకటేశ్వర్లు, చంద్రకాని శ్రీను,ఆవుల పరశురామ్, నారపోగు రాము తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదను తొలగించిన మందపాటి



**సత్తుపల్లి మార్చి23(ప్రజా జ్యోతి )**పట్టణంలోని 21 వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన, మందపాటి ప్రభాకర్ రెడ్డి వార్డులోని కోతులు విపరీతంగా వార్డు ప్రజలకు ఆటంకం కలిగించడంతో, సోమవారం సుమారు 100 పైగా కోతులను పట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురి చేయడంతో,వారి సమస్యలను తీర్చేందుకు ఈ విధంగా కోతులు పట్టించి ప్రజల ఇబ్బందులు తీర్చానని అన్నారు.

## ప్రారంభమైన వార్డు నెంబర్ ల ట్రైనింగు తరగతులు





**కారేపల్లి, మార్చి 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గ్రామపంచాయతీ వార్డు నెంబర్లకు ట్రైనింగ్ తరగతులను ఈరోజు నుంచి ఏప్రిల్ నెల పదో తారీకు వరకు నిర్వహించబడనని సింగరేణి ఎంపీడీవో పి. శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీలలో మొత్తం వార్డు నెంబర్లు 356 మంది గలరు. వీరిని మూడు బ్యాచ్లుగా విభజించి మొదటి బ్యాచ్ కి 116 మందిని రెండో బ్యాచ్ కి 114 మందిని మూడో బ్యాచిగా 126 మందిని ఎంపిక చేయడం జరిగింది. మొదట బ్యాచికి ఈరోజు నుంచి ఈనెల 28వ తారీకు వరకు, రెండో బ్యాచ్ కి ఈనెల 30వ తారీకు నుంచి ఏప్రిల్ నాలుగో తారీఖు వరకు, మూడో బ్యాచ్ కి ఏప్రిల్ ఆరో తారీకు నుంచి పదో తారీకు వరకు ట్రైనింగ్ క్లాస్ నిర్వహించబడును. ఈ ట్రైనింగ్ క్లాసులు మొత్తం అప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదిక నందు నిర్వహించబడని వారు పేర్కొన్నారు. ప్రతి వార్డు నెంబరు ఈ ట్రైనింగ్ తరగతులకు హాజరై గ్రామపంచాయతీ అభివృద్ధికి తోర్ప డాలని వారు తెలిపారు. మొదటి బ్యాచ్ కి ఈరోజు నిర్వహించిన క్లాసులలో ప్రభుత్వం నుంచి వచ్చే గ్రామపంచాయతీకి నిధులు వార్డు నెంబర్ యొక్క విధివిధానాలు వారి బాధ్యతలు గ్రామ అభివృద్ధికి ఏ విధంగా తోడ్పాటు పడాలని వార్డ్ మెంబర్లకి పలు చూసనులు, సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. శ్రీనివాసరావు,ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, సింగరేణి సర్పంచ్ మేదర టోనీ (వీర ప్రతాప్) అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ అప్పయిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి బానోతు కృష్ణవేణి, ట్రైనింగ్ మాస్టర్లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టును ఖండించిన ఏఐటీయూసీ






**కల్లూరు మార్చి 23: ప్రజా జ్యోతి** హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ధర్నాకి అనుమతి ఉన్న మునిసిపాలిటీ కార్మికులను కల్లూరు పోలీస్ శాఖ అరెస్ట్ చేయడం ఉపాధ్యక్షులు వేము రాంబాబు సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావులు మున్సిపాలిటీ కార్మికులు ఏఐటీయూసీ ప్రజా సంఘాలు ఖండించారు. సోమవారం మున్సిపాలిటీ కార్మికులకు వేతనాలు 26,000 ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇందిరా పార్కు వద్ద మహా ధర్నాకు హాజరవుతున్న ఏఐటీయూసీ మున్సిపాలిటీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ఏమాత్రం సమంజసం కాదని జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు ఆరోపించారు. ఒకవైపు సికింద్రాబాద్ జోన్ డిసిపి ధర్నా చేసుకోవడానికి అనుమతి ఉన్న మున్సిపల్ కార్మికులతో పాటు ఏఐటీయూసీ నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నుంచి మంత్రులు ఎమ్మెల్యేల వరకు ప్రజా పాలన ప్రజా ప్రభుత్వాన్ని చెప్పుకునే వారు అనుమతి ఉన్న మహాధర్నాకు వెళ్లే సమయంలో ముందస్తు అరెస్టు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మున్సిపల్ కార్మికులు డిమాండ్లు చేస్తున్న అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయడం పర్మినెంట్ చేసే వరకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ కు 26,000 ఇవ్వ లేదా ప్రభుత్వం క్రమం తప్పకుండా జీతాలు చెల్లించడం మున్సిపాలిటీ కార్మికులకు జాతీయ పండుగలకు 15 రోజులు క్యాజువల్ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన మున్సిపాలిటీ కార్మికుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపాలిటీ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఓడల కృష్ణమూర్తి ,సహాయ కార్యదర్శి వజీర్మియా, నాయకులు ప్రకాష్ చింతల శ్రీను, పాల్గొన్నారు.

## యర్రా రమేష్ కు స్వర్ణ నంది పురస్కారం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** కళలు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విశిష్ట సేవలందిస్తున్న ఖమ్మం జిల్లా (ఆర్ అండ్ బి) శాఖలో టెక్నికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఉద్యోగి యర్రా రమేష్ కు ఉగాది పురస్కారంలో భాగంగా ఖమ్మం జిల్లా మొగిలి అండ్ ఎన్.ఎస్ ఎంటర్టైన్మెంట్ వారి ఆధ్వర్యంలో "స్వర్ణ నంది అవార్డు" అందించడం జరిగింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న నిష్ణాతులైన వ్యక్తులకు ప్రత్యేక పురస్కారాలు అందజేస్తున్న సందర్భంలో కళలు సామాజిక సేవ కార్యక్రమాలు ఇతర ప్రతిభా పాటవాలకు గుర్తుగా ఖమ్మంలో జరిగిన ఉగాది పురస్కార కార్యక్రమాల వేడుకల్లో సంస్థ ప్రతినిధుల చేతుల మీద స్వర్ణ నంది పురస్కారం అందుకున్నారు ఇటీవల హైదరాబాద్ నందు రుద్ర బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే ఆల్ ఇన్ వన్ టాలెంట్ అవార్డు అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా కవులు కళాకారులు పుర ప్రముఖులు శాఖాధిపతులు మిత్రులు యర్రా రమేష్ ను అభినందించారు.

## జర్నలిస్టులు-- చలో హైదరాబాద్

- ప్రభుత్వ వివక్షకు నిరసనగా 25 న జర్నలిస్టుల చలో హైదరాబాద్
- జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పిలుపునిచ్చారు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ వివక్షకు నిరసనగా 25 వ తేదీన జర్నలిస్టుల 'చలో హైదరాబాద్'; పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జర్నలిస్టులకు పిలుపు: మామిడి సోమయ్య, టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడుఈ నెల 25 వ తేదీన ఉదయం 11:00 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 'చలో హైదరాబాద్—ఐ&పీఆర్ ఆఫీస్' నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యం,వివక్షాపూరిత వైఖరికి నిరసనగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలో పాత్రికేయ వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల చూపుతున్న తీవ్ర వివక్షకు ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ స్పష్టమైన సాక్ష్యమని ఆయన నొక్కి చెప్పారు. బడ్జెట్‌లో పాత్రికేయుల సంక్షేమం గురించి,శ్రేయస్సు గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం దిగ్భ్రాంతికరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, పాత్రికేయులకు కనీస కొత్త అక్రిడిటేషన్ కార్డులు లేదా ఆరోగ్య కార్డులు కూడా జారీ చేయడంలో విఫలమైందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.అంతేకాకుండా,పాత్రికేయులకు గృహ స్థలాల కేటాయింపుపై అసలు చర్చ జరగడం లేదని,సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి ఈ స్థలాలను అందించే బాధ్యత నుండి ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆయన ఆరోపించారు. మీడియా అకాడమీకి ఇంకా పాలక మండలిని ఏర్పాటు చేయకపోవడాన్ని ఆయన విమర్శించారు. అనేక ఇతర రాష్ట్రాల్లో పదవీ విరమణ చేసిన పాత్రికేయులు పింఛన్లు పొందుతుండగా అది చూసి కూడా మన పాలకులు మన రాష్ట్రంలో ఉన్న విలేకరులపై సవితి తల్లి ప్రేమ కురిపిస్తున్నారు.

## 15 వార్డులో అభివృద్ధి పనులు ముమ్మరం



**ఖమ్మం వైరా మార్చి 23 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డు దిద్దిపూడి గ్రామ రహదారిని సోమవారం నల్లమోతు సురేష్ ఆధునికరించారు. ప్రజాప్రగతిలో భాగంగా గ్రామంలో అభివృద్ధికి పారిశుద్యానికి ప్రాధాన్యతిస్తున్నారు. వైరా అయ్యప్ప స్వామి టెంపుల్ పక్కనుండి దిద్దుపూడి గ్రామంలోకి తారు రోడ్డు రహదారి ఉన్నది. రోడ్డుకి ఇరువైపులా దట్టంగా పిచ్చి మొక్కలు పెరిగి వాటి కొమ్మలు రోడ్డు మీదకు రావడంతో, వాహనదారులకు ఇబ్బందిగా మారింది. సమస్యను గమనించిన సురేష్ రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, వ్యర్థాలను తొలగించి రోడ్డు వెడల్పు కోసం ఇరువైపుల మరంబోసి వెడల్పు కూడా చేయటంతో వాహనదారులకు సులువైన ప్రయాణం కలుగనుంది. అంతకు ముందు దట్టంగా మొక్కలు పెరిగి ఉండటంతో రోడ్డు వంకలచోట వాహనదారులు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు, ఆ ప్రమాదాలను నివారించినట్లయింది.

## అమెరికా చెప్పు చేతల్లో మోడీ ప్రభుత్వం - బొంతు రాంబాబు




**ఖమ్మం వైరా మార్చి 23 ప్రజా జ్యోతి** మోడీ ప్రభుత్వం అమెరికా చెప్పుచేతల్లో ఉందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు అన్నారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని వైరా రింగ్ రోడ్డు సెంటర్లో కావ్యొత్తుల ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాణిజ్య ఒప్పందం కలిగిన ఇరాన్ పైన గత 3 వారాలుగా అమెరికా సామ్రాజ్యవాద దేశం ఇజ్రాయిల్ తో కలిసి అమానుష యుద్ధం చేస్తున్నప్పటికీ మోడీ ప్రభుత్వం నోరు మెదపకపోవడం ఆశ్చర్యకరమన్నారు. భారతదేశానికి వాణిజ్యపరంగా ఇరాన్ నుంచి వచ్చే ఆదాయం కోల్పోతుందన్నారు. భారత ప్రభుత్వం జోక్యం చేసుకొని తక్షణమే యుద్ధం ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. భగత్ సింగ్ త్యాగాల గురించి మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాద నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడి దేశం కోసం ఆయన అమూల్యమైన ప్రాణాలు అర్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కే కాసిం, సిపిఐ కార్మిక నాయకులు గారపాటి అశోక్, సిపిఎం నాయకులు తోట నాగేశ్వరరావు, మైకేల్, శ్రీనివాసరావు, వీరభద్రం, రామారావు, అమర్ నేని కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లను అభిందించిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుళ్లుగా బాధ్యతలు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు బదిలీపై వెళ్తున్న సిహెచ్. రవీంద్రనాథ్, పి. ప్రకాశ రావు, జి. శ్రీనివాస్,పి.కృష్ణమోహన్ రావు లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలిపారు.